వసతి గృహాల్లో ఆర్‌డిఒ తనిఖీలు


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కొత్తపేట

గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ బాలుర , బాలిక వసతి గృహాలను కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో విద్యార్థులతో ఆర్‌డిఒ మాట్లాడారు. అనంతరం వసతి గృహాల్లో ఆహారం, సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై హాస్టల్ వార్డెన్‌లను ఆరా తీశారు. బాలికల వసతి గృహం గేటు ఎదురుగా చెత్తతో వున్న ప్రదేశం ను వెంటనే శుభ్రం చేయించవలసినదిగా కొత్తపేట పంచాయతి కార్యదర్శిని వెంకటేశ్వరావు తో ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ రాంబాబు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లపై పని దినాల కత్తి

లక్ష్యం చేరుకోకపోతే వేతనం నిల్

ఆందోళనలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో కీలకంగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల మెడపై కత్తి వేలాడుతోంది. దీంతో ప్రజా ప్రతినిధులను కలిసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్నారు. సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు దశలవారీ పోరాటాలు చేసినా అధికార యంత్రాంగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పని దినాలతో సంబంధం లేకుండా వేతనం ఇవ్వడం తోపాటు, జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా పని దినాల ఆధారంగానే జీతాలు ఇస్తుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గతంలో 910 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్ష్యాలను చేరుకోవడంతో వెనుకపడుతూ వచ్చారు. ఈ విధంగా దశలవారీగా 460 మంది సీనియర్ మేట్లుగా మిగిలిపోయారు. ఇదే విధానం అమలు చేస్తే రాబోయే రోజుల్లో పూర్తిగా ఉపాధికి దూరమవుతారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టార్గెట్లను ఉపసంహరించుకుని ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ.26000 అమలు చేయాలనే డిమాండ్ ముందుకొస్తోంది.

అందని ద్రాక్షలా టార్గెట్లు

ఏడాదిలో గ్రామంలో 7,500 పని దినాలు కల్పించిన వారిని ఎ గ్రేడ్ కింద చేర్చి వారికి నెలకు రూ.8,900 వేతనం, రూ.350 అలవెన్స్ ఇస్తున్నారు. 7,500-6,500 మధ్య పని దినాలు కల్పించిన వారిని బి గ్రేడ్‌గా పరిగణించి రూ.7,900 వేతనం, రూ.350 అలవెన్స్‌లు, 5,000 నుంచి 6,500 మధ్య పనిదినాలు కల్పించిన వారిని సి గ్రేడ్‌గా పరిగణించి రూ.6,400 వేతనం, రూ.350 అలవెన్స్ ఇస్తున్నారు. 5,000 కంటే తక్కువ పని దినాలు కల్పించిన వారికి జీతాలు ఉండవు. వీరిని సీనియర్ మేట్‌గా పరిగణిస్తారు. ఈ విధంగా జిల్లాలో 460 మంది సీనియర్ మేట్లుగా మిగిలిపోయినట్లు తెలుస్తోంది. ఎ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ కోటాలో కొందరికి మాత్రమే జీతాలు చెల్లించి మిగిలిన వారికి మొండిచేయి చూపిస్తూ పొమ్మన కుండా పొగబెడుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.


కూలీలత ఉపాధి పనులు చేయిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

మూడు నాలుగు నెలలే పనులు..

ఉపాధి హామీ పనులు ఏడాదంతా సాగడం లేదు. వేసవిలో మూడు నుంచి నాలుగు నెలలకు మించి పనులు జరగడం లేదు. ఫిబ్రవరి, మే వరకే కాస్త హడావుడి కనిపిస్తోంది. మిగతా రోజుల్లో వ్యవసాయ పనులు ఉన్నందున ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో రెండేళ్లుగా వ్యవసాయ పనుల్లో జనం బిజీగా ఉండటంతోనూ ఉపాధి పనులు పెద్దగా సాగడం లేదు. ఈ పరిస్థితులలో తమ ఉద్యోగ భద్రత కరువైందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో దశలవారీ ఆందోళనలను ప్రారంభించారు. మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామ పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతున్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం కల్పించి 200 రోజులు పని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హత, అనుభవం కల్గిన ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రమోషన్, మండల స్థాయిలో బదిలీల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జూనియర్ మేట్, సీనియరల్ మేట్, ఫీల్డ్ అసిస్టెంట్ అనే తారతమ్యం లేకుండా అందరినీ ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పరగణించి వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.

కమ్యూనిస్టులతోనే దేశ పురోగతి


అమరవీరులకు సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి - రాజోలు

కమ్యూనిస్టులతోనే భారతదేశ పురోగతి, అభివద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లో మృతవీరుల వర్ధంతి సభ కారుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. భూమికోసం భుక్తి కోసం బడుగు, బలహీనులు సాగించిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర రావు మాట్లా డుతూ కార్మికులు, శ్రామికులు, పేద బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆయా వర్గాల ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తాయన్నారు. కమ్యూనిస్టులుంటే తమ ఆటలు సాగవనే భయంతోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎక్కడా ధర్నాలు, నిరసనలు, ప్రశ్నించేవారు లేకుండా అణచివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాద పోకడలతో కూడిన పరిపాలన కొనసాగుతుందని, మైనార్టీ వర్గాల ప్రజలపై హిందుత్వవాదులు దౌర్జన్యకరమైన విపరీత పోకడలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అసహన పరిస్థితులు పెరిగాయని, అంబే ద్కర్ వాదులపై, అభ్యుదయ వాదులపై, యూనివ ర్సిటీల్లో దాడులు చేయడం ఆందోళనకరమన్నారు. బిజెపి అధికారం చేపట్టాక దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయాయన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కమ్యూనిస్టుగా, ఎంపిగా, సిపిఎం సారథిగా పుచ్చలపల్లి సుందరయ్య సమాజానికి సేవచేశా రన్నారు. నిజాయతీ, నిబద్ధత, నైతిక విలువలకు కట్టుబడి, ప్రజల బాగుకోసం కృషి చేసిన సుందర య్యను రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభిమానించేవారని పేర్కొన్నారు. నేటి రాజకీయాల్లో ప్రజలతో సంబంధం లేని, ప్రజా సమస్యలపై అవగాహన లేనివారు చట్టసభల్లోకి ప్రవ ేశిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పీతల రామ చంద్ర రావు, సిహెచ్.సూర్యప్రకాశరావు, గెడ్డం సింహ, బుం గ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, బళ్ల పర్వ తాలు, సుజాత, సత్య,రాంబాబు పలువురు పాల్గొన్నారు.

మెప్మా బజార్లతో మహిళల ఆర్థిక ప్రగతి


మెప్మా బజార్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించడానికి మెప్మా అర్బన్ బజార్లు దోహదం చేస్తాయని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ సూచిం చారు. నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ బజార్‌ను గురువారం చైర్మన్ ప్రవీణ్ కుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసి, మెప్మా లోని స్వయం సహాయక సంఘాల సభ్యులు చేతి వృత్తులలో తయారు చేసిన ఉత్పత్తులను అర్బన్ బజార్ ద్వారా విక్రయిస్తారన్నారు. స్వయం సంఘాల మహిళల ఆర్థిక అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులను తయారు చేసి అమ్మకాలు చేయడం ద్వారా మంచి లాభాలను పొందవచ్చునన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ, నగర పంచాయతీ ఎఇ పివి.సుధాకర్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ (సిఎంఎం), ఎస్ .భాస్కర్, కో- ఆర్డనేటర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రక్షణ చర్యలపై అవగాహన స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - అమలాపురం

దేశ సమగ్రతను సమైక్యతను కాపాడుకునే కేంద్ర, పారిశ్రామిక భద్రతా దళాలు రక్షణ చర్యలపై సముద్ర తీర ప్రాంతాలలో అవగాహన కల్పించడం సంతోషకరం, స్ఫూర్తి దాయకమని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి పేర్కొన్నారు. ఈనెల 19న మలాపురం చేరుకున్న సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ సభ్యులు స్థానికంగా బస చేసి తిరిగి గురువారం సముద్ర ప్రాంతంలోని నరసాపురం మీదుగా మచిలీపట్నం బయలుదేరిన స్థానిక గడియారపు స్తంభం జంక్షన్ వద్ద జండా ఊపి ఆమె ర్యాలీని పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుజరాత్ నుంచి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్న ఈ సైకిల్ ర్యాలీలో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తరపున స్వాగతం పలుకుతూ తిరిగి సైకిల్ ర్యాలీని పున: ప్రారం భించానన్నారు. దేశ సమగ్రత సమైక్యతను కాపాడుకోవడం తోపాటుగా విపత్కర పరిస్థితులలో ఉగ్రవాదుల చర్యలను దీటుగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన అంశాలపై అవగాహన పెంపొం దించడం హర్షనీయమన్నారు. ఈ ర్యాలీని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాల 56వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని రెండు టీము లుగా సుమారు 6,550 కిలోమీటర్ల మేర నిర్వహించి దేశ ప్రజలకు పారిశ్రామిక భద్రత, ఉగ్రవాద చర్యల నుంచి రక్షణ పొందేందుకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినం దనీయమన్నారు. కార్య క్రమంలో దళా డిప్యూటీ కలెక్టర్ ఎకె.ప్రభాకర్, తహశీల్దార్ అశోక్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్ఒ

21న విద్యా విజ్ఞాన విహారయాత్ర

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న విద్యా విజ్ఞాన విహారయాత్ర నిర్వహిస్తారని డిఇఒ షేక్ సలీం భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన విహార యాత్రను ఈనెల 21వ తేదీ కలెక్టరేట్ ప్రాంగణం నుంచి జెసి తదితరుల సమక్షంలో ఈ యాత్రను ప్రారంభిస్తారన్నారు. విహారయాత్రలో 131 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యా యులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు ఐఐటీ తిరు పతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి జూలాజికల్ గార్డెన్, చంద్రగిరి కోట వంటి ప్రదేశాలను సందర్శించనున్నారన్నారు. అనంతరం జిల్లా లో కోరింగ అభయారణ్యాన్ని పరిశీలిస్తారన్నారు.

అన్న క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అన్న క్యాంటీన్‌లను సద్వినియోగం చేసుకోవాలని అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బల్లగేటు సెంటర్ లోని అన్న క్యాంటీన్ ను గురువారం ఆర్‌డిఒ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు సక్రమంగా ఉన్నాయా లేవా అని ఆమె స్వయంగా పరిశీలించి, మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆనంతరం టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా ప్రాంతాలను పరిశీలించారు. సిబ్బంది సేవా దృక్పథంతో సేవలు అందించాలన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా ధర్నాలు


కాట్రేనికోనలో మాల మహానాడు నాయకుల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

వర్గీకరణకు వ్యతిరేకంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాలమహానాడు నాయకులు గురువారం నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ధర్నాలు చేసి వినతిపత్రాలు అందజేశారు.

కాట్రేనికోన: ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం కాట్రేనికోన గెట్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ తీరుకు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నా చేశారు. రాష్ట్రంలో ఎస్‌సిలు ఎంతమంది ఉన్నారు ఎస్‌సిలలో ఎన్ని ఉపకులాలు ఉన్నాయి అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంజన్ మిశ్రా కమిషన్ తప్పులు తడక నివేదిక ప్రభుత్వానికి అందించడం సిగ్గుచేటని విమర్శించారు. ఇన్నాళ్లు ఎక్కడా కనబడని 59 ఉపకులాలు ఎస్‌సిల్లో ఉన్నారంటూ రంజన్ మిశ్రా కమిషన్ కేవలం మాలలను అణగదొక్కాలనే కుట్రతో వర్గీకరణ పేరుతోరిజర్వేషన్స్ తగ్గించాలని ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ నిలుపుదల చేయాలన్నారు. రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ తీసివేసి త్రిసభ్య కమిషన్ వేయలాన్నారు. అసలు రాష్ట్రంలో ఎస్‌సిల్లో ఎన్ని ఉపకులాలు వున్నాయో తేల్చలాన్నారు. సంఖ్యాబలం ఆధారంగా జనాభా లెక్కలు నిగ్గు తెల్చాలని మాల నాయకులు కోరారు. వర్గీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయకపోతే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సాక్షిగా కాట్రేనికోన మండలంలో రేపటి నుంచి వర్గీకరణకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ప్రాణాలైనా అర్పిస్తాం వర్గీకరణ అడ్డుకుంటాం అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చెపడతామని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ అనే అంశాన్ని మా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని మాల మహానాడు ఉద్యమాలకు మా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం గేట్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాల నాయకులు నల్లా నరసింహమూర్తి, కాశి హనుమంతురావు,గెల్లా రాజేంద్ర, వడ్డిశ్యామ్ ప్రసాద్,వజ్రపు శరత్, ఇసుకుపట్ల రాంబాబు, జగడం బాలయోగి, వరసాల చిన్నరావు, బొజ్జా అప్పారావు, జగడం బాలయ్య, గంటి శ్రీధర్ బాబు, వాకపల్లి భీమరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల వేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు.ఉప్పలగుప్తంలో గురువారం మాల మహానాడు నాయకులు ఆందోళన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎస్‌సిలు ఎంతమంది ఉన్నారు. ఎస్‌సిలలో ఎన్ని ఉపకులాలు ఉన్నాయి అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంజన్ మిశ్రా కమిషన్ తప్పులు తడక నివేదిక ప్రభుత్వానికి అందజేసిందని ఆరోపించారు. వర్గీకరణ పేరుతో మాలలకు రిజర్వేషన్ లు తగ్గించాలని ప్రభుత్వం కుట్రపన్ని మాలాల సంఖ్యా బలం తగ్గిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ నిలుపుదల వేయాలని వర్గీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ తీసివేసి త్రిసభ్య కమిషన్ వేయలాని అసలు రాష్ట్రంలో ఎస్‌సిలో ఎన్ని ఉపకులాలు ఉన్నాయో తేల్చలాని సంఖ్యా బలం ఆధారంగా జనాభా లెక్కలు నిగ్గు తెల్చాలని కోరారు.వర్గీకరణ అంశం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయకపోతే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ వివిఎస్ దివాకర్ కు మాల మహానాడు నాయకులు అందజేశారు.ఈ ఆందోళనలో మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి,మాల మహానాడు నాయకులు కుంచే బాబులు, నాతి శ్రీనివాసరావు,గెల్లా రాజేంద్రప్రసాద్,జల్లి శ్రీనివాస రావు, పోతుమూడి రవి,సాపే రమేష్,మెండి డేవిడ్ అంబేద్కర్, దేవరపల్లి రాంబాబు,మాకే విజయ్, పోతుల సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వరరావు,మాకే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


మామిడికుదురు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత


ఉప్పలగుప్తం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు నేతలు

మామిడికుదురు: వర్గీకరణలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మామిడికుదురు మండల మాల మహానాడు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్‌సిలకు న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్యాచార్యులకు గురువారం వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బొంతు మణి రాజు, కలిగితి పల్లంరాజు, మండల న్యాయ పోరాట సమితి అధ్యక్షుడు మట్టా సత్తిబాబు, నీతి పూడి మహేష్, బత్తుల శేఖర్, పిల్లి శీను, విప్పర్తి రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆదరణ-3 పథకంపై సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం


ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆదరణ-3 అమలు చేస్తుందని రామచంద్రపురం మునిసిపల్ కమిషనర్ విఐపి.నాయుడు తెలిపారు. ఆదరణ-3 పథకంలో భాగంగా కుల వృత్తి దారులకు మున్సిపాల్ కార్మావేశం నిర్వహించారు. ఆధునిక పనిముట్ల నాణ్యత, కంపెనీ, ఏజెన్సీ వివరాలు సేకరించవలసిందిగా బిసి కార్పొరేషన్ ఆదేశించింది. వివిధ కుల వృత్తి సంఘాలు, కుల వృత్తి దారులకు ఏయే ఆధునిక పనిముట్లు కావలెనో వివరాలు తీసుకొన్నారు. ప్రతినిధులు, వెల్ఫేర్ సెక్రటరీ లు , మేనేజర్ మూర్తి , బొమ్మల శ్రీనివాసు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఆదరణ-3 పథకంలో భాగంగా కుల వృత్తి దారులకు, చేతి వృత్తుల సంఘాల తో గురువారం మండల ప్రజా పరిషత్, కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి కె.పద్మ జ్యోతి మాట్లాడుతూ రామచంద్రపురం రూరల్ లోని 25 గ్రామ పంచాయితీ లలో గల చేతివృత్తుల వారికి, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆదరణ- 3 అమలు చేస్తుందన్నారు.. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి సెలట్ రాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన రమణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మాజీ సిఎం వైఎస్.జగన్‌ను తాడేపల్లిలో గురువారం ఉప్పలగుప్తంకు చెందిన వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెయ్యల రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ సమక్షంలో జగన్‌ను కలిసిన రమణ వైసిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని జగన్ తనకు సూచించారని రమణ తెలిపారు.

కార్టూ'నిజం'



పాణింగపల్లిలో తాగునీటికి కటకట

మూడేళ్లుగా మూతపడ్డ ఎన్‌టిఆర్ సుజల మంచినీటి పథకం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేసవిలో ఉష్ణోగ్రతలు క్రమేపి పెరగడంతో ప్రజలకు మంచినీటి అవసరాలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో తాగు నీటి కోసం ప్రజలు నానా ఇక్కట్లు పడవలసి వస్తుందని పాణింగపల్లి గ్రామస్తులు వాపోతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.గంగవరం మండలంలోని పాణింగపల్లి గ్రామంలో మూడేళ్లుగా రక్షిత మంచినీటి పథకం మూతపడింది. గ్రామంలో ఒఎన్‌జిసి సహకారంతో ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం కింద మంచినీటి ట్యాంకు నిర్మించి గ్రామస్తులందరికీ రూ.ఐదుకు 20 లీటర్లు వాటర్ సప్లై చేసేవారు. గత మూడు ఏళ్లుగా దీని నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో పాటు రాబడి అంతంత మాత్రమే ఉంది దీంతో గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని మంచినీటి పథకం మూసివేశారు. గ్రామంలో సరఫరా చెరువు నీళ్ల కేవలం వాడకానికి పనికొస్తాయి. దీంతో రక్షిత మంచినీటిని పామర్రు, సత్యవాడ తదితర గ్రామాలకు వెళ్లి గ్రామస్తులు కొని తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మూడేళ్లుగా ఎన్‌టిఆర్ సుజల స్రవంతి మూతపడటంతో గ్రామస్తులకు మంచినీటి కోసం ఇక్కట్లు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే రక్షిత మంచినీటిని తిరిగి అందించాలని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అన్న ఎన్‌టిఆర్ పేరుతో ఉన్న ఈ సుజల మంచినీటి పథకం ద్వారా అందరికీ తాగునీరు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు పాణింగపల్లిలో ఇటీవల జరిగిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ చీకట్ల సునీత గోపాలం ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామస్తులు మంచినీటిని పునరుద్ధరించాలని దీనిపై మళ్లీ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిని మంత్రి దష్టికి తీసుకువెళ్లి మంచినీటి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని సభ్యులు తెలిపారు.



మూతపడ్డ ఎన్‌టిఆర్ సుజల పథకం

రోగులకు ఉచిత దంత వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ క్రాంతి కుమార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రపంచ నోటిఆ రోగ్య దినోత్సవం సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితంగా రోగులకు పరీక్ష చేసి చిగుళ్ల వ్యాధులు ఉన్న వాళ్లను గుర్తించారు. వాళ్లకు గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే అవకాశం ఉందని డాక్టర్ క్రాంతి కుమార్ వివరించారు. నోటి ఆరోగ్యమే శరీర ఆరోగ్యమని ఈ విషయాన్ని అందరూ గమనించాలని డాక్టర్ తెలియజేశారు. ప్రతిరోజు రెండు పూటలా బ్రష్ చేయాలని, సంవత్సరానికి ఒక్కసారైనా దంత వైద్యున్ని సంప్రదించి నోటి క్లీనింగ్ ద్వారా వివిధ వ్యాధులను గుర్తించి మొదటి దశలోనే అరికట్టవచ్చని సూచించారు. పళ్లు లేని వారు కృత్రిమ పద్ధతిలో పళ్ళను కట్టుకొనుట ద్వారా గ్యాస్ట్రిక్ తద్వారా వచ్చే నోటి దుర్వాసనను, తదితర సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని వివరించారు. అనంతరం వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా టూత్ పేస్ట్ లు, మందులు పంపిణీ చేశారు.

'గేట్'లో కుందూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కె.గంగవరం

కుందూరు గ్రామానికి చెందిన గోపి సత్య నిశాంత్ అనే విద్యార్థి గేట్ పరీక్షలో 142 ర్యాంకు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచాడు. ఇంటర్లో 976 మార్కులు సాధించి జెఇఇ మెయిన్స్ లో 563 ర్యాంకు సాధించిన తరువాత ఐఐటి అడ్వాన్సు పరీక్షలో ప్రతిభ కనబరిచాడు. ఇండోర్లో ఐఐటి సీట్ సాధించి రూ.20 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సంపాదించాడు. ఆ ఉద్యోగానికి స్వస్తి చెప్పి అనంతరం గేటు పరీక్షలో 142 ర్యాంకు సాధించాడు. ఏడుకొండలు, వెంకట రామదుర్గ దంపతుల కుమారుడు గోపి. ఇతనని పలువురు గ్రామస్తులు అభినందించారు.

నేరాలు ఘోరాలు


కుమార్తె మృతి కేసులో అరెస్ట్ అయిన తండ్రి రాజు

కుమార్తె మృతి కేసులో తండ్రి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కన్న కూతుర్ని, కొడుకుని కాలువలో తోసిన ఘటనలో కూతురు మృతికి కారణమైన తండ్రి పిల్లి రాజును పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి వివరాలను గురువారం రామచంద్రపురం డిఎస్‌పి బి. రఘువీర్ విలేకరులకు వివరించారు. రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన పిల్లి రాజు అప్పులకు భయపడి పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసు కోవాలని అనుకున్నాడుని తెలిపారు. పథకం ప్రకారం తన కుమారుడు రామ సందీప్‌ను, కుమార్తె కారుణ్యలను వారు చదువుతున్న భాష్యం స్కూల్ నుండి ఈ నెల 17న తీసుకువచ్చాడన్నారు. నెలపర్తిపాడు వద్దగల గణపతి నగర్ పంట కాలువ వద్ద కు వారిద్దరినీ తీసుకువెళ్లి కుమార్తెను, కుమారుడును కాలవలోనికి తోసివేశాడన్నారు. ఈ సంఘటనలో కుమార్తె కారుణ్య(7) అక్కడికక్కడే మతి చెందిందని అన్నారు. ఈ సంఘటనలో కుమారుడు తప్పించుకుని విషయాన్ని పోలీసులకు తెలిపాడన్నారు. ఈ ఘటనపై ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 17న కేసు నమోదు చేశామన్నారు. అప్పటినుండి మూడు బృందాలుగా పోలీసులు ఏర్పడి నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. రాజానగరం మండలంలోని రాధేపాలెం లో తమ బంధువులు ఇంటి వద్ద ఆశ్రయం పొందేందుకు వెల్లగా వారు మండపేట రూరల్ పోలీస్ స్టేషన్లో నిందితుడిని అప్పగించారు. విషయం తెలుసుకున్న రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ నిందితుడిని అరెస్టు చేసి రామచంద్రపురం తీసుకువచ్చారని డిఎస్‌పి తెలిపారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

కదులుతున్న రైలు నుంచి దిగుతుండగా జారిపడి యువకుడు మృతి చెందాడు. జిఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పెద్దాపురంకు చెందిన సిమ్మిసిరి త్రినాథ్ (37) తన తల్లిని విశాఖపట్నం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో విశాఖ ఎక్స్‌ప్రెస్‌లోని మహిళల బోగీలో ఆమెను ఎక్కించారు. సాధారణ బోగీ ఎక్కిన ఆయన సామర్లకోటలో దిగలేదు. తల్లి రైలు దిగి కుమారుడికి ఫోను చేయగా నిద్రపోతున్న త్రినాథ్ లేచి హడావుడిగా రైలు నుంచి దిగేందుకు ప్రయత్నించారు. అప్పటికే రైలు కదలడంతో ప్రమాదవశాత్తు రైలు కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎల్ఐసి ఏజెంట్‌గా పని చేస్తున్నాడు.

గడ్డి మందు తాగిన వివాహిత మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దప్పురపాడు శివారు వై.సావరం గ్రామానికి చెందిన కోరం సాధన(28) గడ్డి మందు తాగి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...కోరం రాజశేఖర్‌కు తాళ్లరేవు మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సాధనతో 8 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే భార్యపై అనుమానంతో ఆమెను అనుమానంతో శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీ రాత్రి ఆమెకు, భర్తకు మధ్య గొడవ జరిగింది. ఈ సందర్భంగా చస్తే చావు అనడంతో ఆమె ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగేసింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఆమె ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని నార్కెడి మిల్లి గ్రామ శివారు బుధవారం అర్ధరాత్రి సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను లోడు చేసి తరలించుటకు సిద్ధంగా ఉంచిన ట్రాక్టరు ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము గురువారం తెలిపారు.

ఇంటర్ విద్యార్థికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గ కాపు ఐక్యత సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అన్నాయిపేట గ్రామంలో చదువుతున్న ఇంటర్ విద్యార్థి శంకర్ కు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అన్యం శ్రీరామ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది మా గాపు అమ్మిరాజు, ఆళ్ల బుజ్జి, యువకులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు విరాళం

ప్రజాశక్తి - కె.గంగవరం

పామర్రు హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, చందాలు వేసుకుని రావులపాలెంలోనే శుభోదయం బ్లైండ్ హాస్టల్ లో విద్యార్థులకు చేయూతనందించారు. ఈ సందర్భంగా గురువారం రూ.5275 లు విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

స్మార్ట్ మీటర్లతో ఉపాధికి గండి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

స్మార్ట్ మీటర్లతో ఉపాధి కోల్పోతున్నామని ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు గురువారం మాట్లాడుతూ సంస్థను నమ్ముకుని 22 సంవత్సరాల నుండి విద్యుత్ మీటర్ రీడింగ్లు తీస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న వేలాది మందిని పొట్ట కొడుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అమలాపురం సూపరెంట్ ఆఫ్ ఇంజినీరర్, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు మీటర్ రీడర్స్ తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తమకు తమ కుటుంబాలకు న్యాయం చేయమని కోరుతున్నామని నాయకులు తెలిపారు.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే కు రైతులంతా సహకరించాలని రామచంద్రపురం ఆర్డిఓ అఖిల అన్నారు. గురువారం మండలంలోని టేకి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వే తప్పిదాలను సరిచేసి రికార్డులను సక్రంగా తయారు చేసేందుకు ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని ఆమె తెలిపారు .సర్వే అధికారులు పిలిచిన వెంటనే రైతులు స్పందించి భూవివాదాల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా తమ వద్దనున్న రికార్డులు ప్రకారం భూ సర్వే నిర్వహించి రైతులకు అప్పగించనున్నట్లు డిఐ ఒఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్ వరి పంట కోత దశకు వస్తుందని అంతవరకు ఒక నెల రోజుల పాటు సర్వేను వాయిదా వేయమని రైతులు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యే టప్పటికీ అదే సమయం వస్తుందని ఆమె రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల నాగమణి, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, నాయకులు దాసరి శ్రీనివాస్, నెక్కంటి బుచ్చి రామారావు, మేడిశెట్టి శ్రీనివాస్, తహశీల్దార్ పి.చిన్నారావు, ఆర్ఐ అజ్జమ్మ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎన్.శ్రీనివాస్, రైతులు, పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** గ్రామాల్లో చేపడుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం



టేకి సమావేశంలో సర్వే పరిస్థితులపై ఆర్‌డిఒకు వివరిస్తున్న రైతు బుచ్చిరామారావు

చేసుకోవాలని తహశీల్దార్ విఎస్.దివాకర్ కోరారు. రెండవ విడత భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం భీమనపల్లి గ్రామంలో భూ రీ సర్వే అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రెండవ విడతలో భీమనపల్లి తో పాటు మునిపల్లి గ్రామాలలో భూ రీ సర్వే నిర్వహిస్తారన్నారు. రేపటి నుంచి భూ రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, నీటి సంఘ డైరెక్టర్ ఆకుల వెంకటరెడ్డి నాయుడు, భూ రీ సర్వే డిటి,జి.సుబ్రహ్మణ్యం, విఆర్ఒలు అవిడి రాము, మహాదశ శ్రీరామ్, కూటమి నాయకులు గొలకోటి తాతాజీ, మంచెం బాబి, చీకట్ల సత్తిబాబు,మంచెం బుజ్జి,గంధం బ్రహ్మానందం, పోలిశెట్టి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేసే దిశగా కార్యకర్తలు సన్నద్ధం కావాలని పి.గన్నవరం నియోజకవర్గ కో- ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పిలిపిచ్చారు పాశర్లపూడిలో మాజీ సర్పంచ్ మొల్లేటి త్రిమూర్తులు స్వగృహము వద్ద గురువారం మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణంలో భాగం గా ఉత్సాహంగా పనిచేసే యువతకు రాష్ట, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలలో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమావేశంలో నెల్లి దుర్గాప్రసాద్, తులాగోపాలకృష్ణ, బొరుసు నరసింహమూర్తి, తోరం భాస్కర్, గెడ్డం వెంకటేశ్వరరావు, జోగి రామకృష్ణ, కొమ్ముల సూరిబాబు, విప్పర్తి నాగేశ్వరరావు, చిక్కంబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల లీకేజీలు అరికట్టాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

హసన్‌బాదలో పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు విజ్ఞప్తి చేశారు. వేసవిలో తాగునీటి అవసరాలు పెరుగుతాయని దీనిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు వృథాగా పోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జలజీవన్ మిషన్ పనులలో భాగంగా అక్కడక్కడ ఉన్న వాటర్ లీకేజీలను పరిశీలించి జల జీవన్ మిషన్ సిబ్బందితో గురువారం వాటర్ లీకేజీలను దగ్గరుండి మరమ్మతులు చేయించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తో పాటు.వార్డు సభ్యులు కత్తుల బాలకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొని లీకేజీలను అరికట్టారు.

పురుగుమందుల వినియోగంతో భూసారం క్షీణత

ప్రజాశక్తి - అల్లవరం

విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వలన భూసారం పూర్తిగా క్షీణిస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు, ఎడిఎ రాజశేఖర్, అమలాపురం ఎడిఎ షంషీ, అల్లవరం వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. భూసారం పెంచుకోవడానికి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు మారాలనిఎపి కమ్యూనిటీలో ప్రకృతి వ్యవసాయం(ఎపిసిఎన్ఎఫ్), డిఆర్‌డిఎ కలిసి అల్లవరం మండలం మహిళా సమాఖ్య కార్యాలయంల్లో కన్వర్జెన్సీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు పై మూడు సంస్థలు కలిసి పనిచేసి రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలు ప్రకృతి వ్యవసాయంలోకి మార్చాలని ప్రభుత్వ ధ్యేయం అధికారులు అన్నారు. ఎపిసిఎన్ఎఫ్, ఎఓ శ్రీనివాస మాట్లాడుతూ జీవామృతం ఘనజీవామృతం, ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన కషాయం వల్ల నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోమ్ము బాల నాగవేణి, ఎపి సి ఎన్ ఎఫ్, ఎన్ఎఫ్ఎ హేమలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పంచాయతీకి రావడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి - కాట్రేనికోన

పల్లంకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నాతి అలివేణి 17 రోజుల నుంచి పంచాయతీ కార్యాలయానికి రావడం లేదని జిల్లా పంచాయతీ అధికారికి తగిన ఆధారాలతో ఫిర్యాదు చేశామని గెడ్డం చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్లంకుర్రు శివారు చీకురుమెల్లి వారి పేట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. పల్లంకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నాతి అలివేణి కొనసాగుతున్నారు. ఆమె భర్త నాతి సత్యనారాయణ వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. తన మేనకోడలు మెల్లం సువర్ణ జ్యోతి ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించి ఇంటి ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివేసి దుర్భాషలా డుతూ దాడి చేశారు. సువర్ణ జ్యోతి ఫిర్యాదు మేరకు గత నెల 25న కాట్రేనికోన పోలీసులు రెండు వేరు వేరు కేసులు నమోదు చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి పల్లంకుర్రు గ్రామ సర్పంచ్ నాతి అలివేణి అందుబాటులో లేదు. దీంతో పంచాయతీలో ఆర్థిక లావాదేవీలకు ఇబ్బందులు ఎదురై సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితులో ఉన్నారని ఫిర్యాదు దారులు డిపిఒకి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు సుమారు 17 రోజు లుగా అందుబాటులో లేరని అధికారులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఆమె అధికారాలు, విధులను ఉపసర్పంచ్‌కు బదిలీ చేయాలని పంచాయతీ రాజ్ చట్టంలో ఉందని చంద్ర శేఖర్ వివరించినట్లు తెలిపారు.

పంచాయతీ రాజ్ చట్టం అమలు చేయాలి

పంచాయతీ రాజ్ చట్టంను అమలు చేయాలని కోరుతూ కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. వెంకట చలంకు వినతి పత్రం అందజేశామని గెడ్డం చంద్ర శేఖర్, వరసాల రామ్ ప్రకాష్,పులుగు సురేంద్ర బాబు తెలిపారు. పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో కొన్ని నెలలుగా జరుగుతున్న అక్రమాలపై తగిన ఆధారాలతో ఎంపిడిఒకు అందజేశామన్నారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదులపై విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు సమాచారం అందజేస్తామని హామీ ఇచ్చారని చంద్ర శేఖర్ పేర్కొన్నారు.

సారా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - మండపేట

నవోదయం నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ద్వారపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మద్య నిషేధ, ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్‌కెవిడి.ప్రసాద్ మాట్లాడుతూ నాటు సారా రహిత గ్రామాలు మన స్వర్ణాంధ్రకు సోపానాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవితాల సుబ్రహ్మణ్యం, మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు, ఆలమూరు ఎక్సైజ్ సిఐ దుర్గా నాగేశ్వరరావు, మండపేట రూరల్ ఎస్సై బుచ్చిబాబు, ఆలమూరు అబ్కారీ ఎస్ఐ రాంబాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గండి స్వామి ప్రసాద్ గ్రామస్తులు, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాటు సారా వ్యతిరేక ప్రతిజ్ఞ, ర్యాలీని నిర్వహించారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి అంగర పిహెచ్‌సిలో గురువారం ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఛైర్‌పర్సన్ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గత సమావేశంలో కమిటీ ఆమోదించిన వివిధ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆసుపత్రి అభివద్ధికి సంబంధించిన అనేక అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించారు. సమావేశంలో తహశీల్దార్ పి.చిన్నారావు, ఎంపిడిఒ కె.రత్నకుమారి, పిహెచ్‌సి వైద్యాధికారిణి రత్నకుమారి, పడమర ఖండ్రిక గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు తదితరులు, పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రేషన్ కార్డు దారులంతా తప్పని సరిగా ఇకెవైసి చేయించుకోవాలని ముమ్మిడివరం తహశీల్దార్ సుబ్బలక్ష్మి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యలయం నందు గురువారం రేషన్ డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉండి, ఇప్పటికీ ఇకెవైసి నమోదు చేసుకోని రేషన్ కార్డు లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా ఇకెవైసి నమోదు చేసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.లేని పక్షంలో రేషన్ నిలిచిపోవడంతో పాటు వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. మండలంలోని అన్ని రేషన్ షాపుల్లోనూ ఇ-పాస్ మిషన్ల ద్వారా ఇకెవైసి నమోదు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియ ఈ నెలాఖరు వరకు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వీటిపై రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు విస్తతంగా అవగాహన కల్పించి, ఇకెవైసి శత శాతం పూర్తయ్యే విధంగా సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ గోపాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లతో పాటు రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు, విఆర్ఒ లు మరియు విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

245 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - కొత్తపేట

భాను తేజ మల్టీ సూపర్ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు లో 245మంది రోగులకు వైద్య సేవలు అందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ కృష్ణదేవరాయ సభా వేదిక ప్రాంగణంలో ఎంపిడిఒ పిఎస్.సురేష్ పర్యవేక్షణలో రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ ఆసుపత్రుల వారు క్యాంప్ నిర్వహించారు. జనరల్ ఒపి 65, ఆర్థోపెడికల్ 25, శ్రీరామ దంత వైద్య పరీక్షలు 55, గౌతమీ నేత్రాలయం ద్వారా కంటి పరీక్షలు 80, స్త్రీల వ్యాధులు సంబంధించి20 నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు డాక్టర్లు ఎం.హరి భాను, డాక్టర్ జి.భాగ్యశ్రీ, డాక్టర్ దీపక్ డాక్టర్ రేవతి పాల్గొని వైద్య సేవలు అందించారు.

ఎంఎల్ఎ సత్యానందరావుకు నాయకుల అభినందన

ప్రజాశక్తి - కొత్తపేట

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో స్వయం సహాయక సంఘాలు పనులకు సంబంధించి నిధుల పరిమితి పెంచాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అభినందనీయమని మండల టిడిపి నాయకులు అన్నారు. రైతులకు 9 గంటల నిరంతర విద్యుత్ సంబంధించి, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను, నాడు- నేడు పేరుతో పాఠశాలలో ఆధునికీకరణ, భవనాల నిర్మాణపు తీరుతెన్నులను ప్రస్తావించి, పాఠశాలలో కల్పించాల్సిన వసతులకు సంబంధించి సమస్యలను ఎంఎల్ఎ ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యువజంటకు సేవా పురస్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలం లోని ర్యాలి గ్రామానికి చెందిన ఇంద్రజాలికుల ఫిజియోథెరపిస్టు మోహిత్, సీతలు వారి కల్యాణానికి ముందు 100 రోజుల సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవాసమితి డొక్కా సీతమ్మ ఉత్తమ సేవ పురస్కారంతో స్థానిక మ్యాజిక్ హౌస్‌లో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు పిల్లా నాగ శ్రీదేవి, కన్వీనర్ వల్లెం రాజేష్,సభ్యులు పిల్లా శేషారత్నం, తొగరు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్థానిక ఎంపిపి పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని గురువారం సిఎంఒ బి.సుబ్రహ్మణ్యం ఎంఇఒ సత్తి సత్య కృష్ణతో కలిసి పరిశీలించారు. భవిత కేంద్ర రికార్డులను ఆయన తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. టెన్త్ పరీక్షలు రాస్తున్న వికలాంగ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రం విద్యార్థుల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపిపి ప్రాథమిక పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజన వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం లో భవిత కేంద్రం టీచర్లు సిహెచ్.గంగాదేవి, పి.వెంకటేశ్వరులు సిజివి,దివ్య పాల్గొన్నారు.

నిత్యావసరాలు, వీల్‌ఛైర్ అందజేత

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం మెట్ల కాలనీ కి చెందిన వికలాంగుడు బాల మురళీకృష్ణకు కాకినాడ కృతి ఫౌండేషన్ వీల్ ఛైర్, నిత్యావసర సరుకులు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ ఎ.వెంకట అశ్విని, జిల్లా కో-ఆర్డినేటర్ వి.సత్యశివ, సత్య, జిల్లా కోఆర్డినేటర్ కుసుమ రెడ్డి రత్నం, పాలమూరి వెంకట్, వీరిన గోపాలం, గురింకల రాంబాబు, నెల్లి సూర్యప్రకాష్, నాగభద్ర, కపా ఆనందం పాల్గొన్నారు.